# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ:  03-10-2024                    సమయం : రాత్రి 8 గం. 30 ని.లు

## ముఖ్యాంశాలు

- ❖ విద్యార్థులు నైతిక విలువలతో కూడిన ప్రవర్తన అలవారుచుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.
- ❖ ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం పైలట్ ప్రాజెక్ట్‌ను కేంద్ర ప్రభుత్వం ఈరోజు ప్రారంభించింది.
- ❖ జమ్మూ కాశ్మీర్‌లోని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్రంలో భక్తుల దర్శనార్థం  అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు వెల్లడించారు.
- ❖ భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ రేపు శ్రీలంకలో పర్యటించనున్నారు.
- ❖ ఐసీసీ మహిళల టీ-20 ప్రపంచ కప్ 9వ ఎడిషన్ ఈరోజ ప్రారంభమైంది.

= = = = = = = = = = = = = = = = = = = =

విద్యార్థులు నైతిక విలువలతో కూడిన ప్రవర్తన అలవారుచుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. ఈ రోజు రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లోని మోహన్‌లాల్ సుఖాడియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి పాల్గొని ప్రసంగిస్తూ... బాబా సాహెబ్ అంబేద్కర్ విద్య కంటే గుణమే ముఖ్యమని విశ్వసించారని అన్నారు. జీవితంలోని ప్రతి విషయంలోనూ చిత్తశుద్ధి ఉండాలని విద్యార్థులకు సూచించారు. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందేందుకు యువత కీలక భూమిక పోషించాలని రాష్ట్రపతి పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో విజ్ఞానం, సైన్స్, సాంకేతిక రంగాల్లో కూడా మార్పులు చోటు చేసుకుంటున్న తరుణంలో విద్యను సద్వినియోగం చేసుకోవాలని ద్రౌపది ముర్ము సూచిస్తూ...

(వాయిస్ 29 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = =

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం పైలట్ ప్రాజెక్ట్‌ను కేంద్ర ప్రభుత్వం ఈరోజు ప్రారంభించింది. 2024-25 బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ పథకాన్ని ప్రకటించారు. 5 సంవత్సరాల్లో ప్రముఖ 500

కంపెనీల్లో కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడమే లక్ష్యంగాప్రభుత్వం పెట్టుకుంది. ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం 800 కోట్ల రూపాయలను కేటాయించిందని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు తెలిపాయి. ఆన్‌లైన్ పోర్టల్ pminternship.mca.gov.in ద్వారాఈ పథకం అమలు చేయబడుతుందని అభ్యర్థులు ఈ నెల 12 నుండి 25 వరకు పోర్టల్ ద్వారా ఇంటర్న్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కాగా 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారు ఈ పథకానికిఅర్హులని అధికారులు స్పష్టం చేశారు.

= = = = = = = = = = = = = = = = = = = = =

జమ్మూ కాశ్మీర్‌లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య తొమ్మిది రోజుల పాటు జరిగే నవరాత్రి ఉత్సవాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ 45 వేల మంది యాత్రికులు త్రికూటలోని శ్రీ మాతా వైష్ణో దేవి గుహ పుణ్యక్షేత్రంలో దర్శనార్థం తీర్థయాత్ర చేస్తారని ఆలయ కార్య నిర్వాహన అధికారి అన్షుల్ గార్గ్ తెలిపారు. ఈ నవ రాత్రుల్లో యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శన ప్రక్రియను సులభతరం చేయడానికి కత్రా రైల్వే స్టేషన్‌లో కొత్త రిజిస్ట్రేషన్ కౌంటర్‌లను ప్రారంభించామని వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా వేలాది మంది యాత్రికులు వైష్ణో దేవి దర్శనానికి వచ్చే అవకాశం ఉందని యాత్రికులు సౌకర్యవంతంగా, శాంతియుతంగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన స్పష్టం చేశారు.

= = = = = = = = = = = = = = = = = = = = =

భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ రేపు శ్రీలంకలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇటీవల ఎన్నికైన శ్రీలంక నాయకులను ఆయన కలవనున్నారు. భారతదేశం యొక్క నైబర్‌హుడ్ ఫస్ట్ పాలసీ, సాగర్ ఔట్ లుక్‌కు అనుగుణంగా, పరస్పర ప్రయోజనం కోసం దీర్ఘకాల భాగస్వామ్యాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

= = = = = = = = = = = = = = = = = = = = =

ఐసీసీ మహిళల టీ-20 ప్రపంచ కప్ 9వ ఎడిషన్ ప్రారంభ మ్యాచ్‌లో ఈరోజు స్కాట్లాండ్ పై బంగ్లాదేశ్ 16 పరుగుల తేడాతో విజయం సాధించింది. UAEలోని షార్జా క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న మొదటి మ్యాచ్ లో తొలుత బాటింగ్ చేసిన బంగ్లాదేశ్ మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. లక్ష్య చేదనలో స్కాట్లాండ్ 20 ఓవర్ల పూర్తయ్యేసరికి 107 పరుగులు మాత్రమే చేసింది. ఇదిలా నుండగా రేపు న్యూజిలాండ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది.

= = = = = = = = = = = = = = = = = = = = =

నవరాత్రుల్లో మొదటి రోజున శైలపుత్రి ఆశీస్సులు ప్రజలందరికీ వుండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ఈరోజు నవరాత్రుల ప్రారంభాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శక్తి వందనానికి అంకితం చేయబడిన ఈ పవిత్ర పండుగ ప్రతి ఒక్కరికీ శుభప్రదమైనదని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = =

ఇజ్రాయెల్, హిజ్‌బుల్లా మధ్య పెరుగుతున్న వివాదం మధ్య లెబనాన్‌లో శాంతి పరిరక్షణకు ఆపరేషన్‌కు సైన్యాన్ని అందిస్తున్న భారత్, ఇతర దేశాలకు ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ అభినందనలు తెలిపారు.

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = =

భారతీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 1,769 పాయింట్లు నష్టపోయి 82,497 వద్ద ముగియగా, నిఫ్టీ 546 పాయింట్లు పతనమై 25,250 వద్ద స్థిరపడింది. రెండు సూచీలు ఒక్కొక్కటి 2.1 శాతం పైగా పడిపోయాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న సంఘర్షణల మధ్య ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో మార్కెట్లు రెండు నెలల్లో అతిపెద్ద పతనాన్ని చవిచూశాయి.

= = = = = = = = = = = = = = = = = = = = =

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రముఖ రేడియో కార్యక్రమం “మన్ కీ బాత్” ఈ రోజుతో 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 2014లో ఇదే రోజున ఆకాశవాణి ద్వారా నరేంద్రమోదీ ఈ కార్యక్రమంలో తన ఆలోచనలను పంచుకోవడం ప్రారంభించారు. ఈ కార్యక్రమం యొక్క పదేళ్ల ప్రయాణంలో, దేశంలో సానుకూల ప్రభావాన్ని సృష్టించి, ముఖ్యమైన సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ, ప్రవర్తనా అంశాలను ప్రధానమంత్రి స్పృశించారు. “మన్ కీ బాత్” ప్రధాన మంత్రి, పౌరుల మధ్య పరస్పర చర్చకు ఒక ముఖ్యమైన వేదికగా మారింది.

= = = = = = = = = = = = = = = = = = = = =

కంబోడియాలో చిక్కుకున్న 60 మంది భారతీయులకు విముక్తి లభించింది. ఉద్యోగాల కోసం ఆ దేశానికి వెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోయిన వీరిని క్షేమంగా మాతృదేశానికి తిరిగి తీసుకురావడానికి భారత దౌత్యకార్యాలయ అధికారులు కంబోడియా అధికారులతో చర్చించారు. ఆ మేరకు ముందుగా అందరినీ ఈ రోజు కంబోడియా రాజధాని నామ్‌ఫెన్‌కు తరలించారు. అక్కడి నుంచి స్వదేశానికి పంపించే ప్రయాణ పత్రాలను దౌత్య వర్గాల సాయంతో సమకూర్చడానికి ఒక బృందం పని చేస్తోంది. బాధితులను సాధ్యమైనంత త్వరగా భారత్‌కు పంపించడానికి ప్రయత్నిస్తున్నామని భారత దౌత్యకార్యాలయం సామాజిక మాధ్యమం వేదికగా పేర్కొంది.

= = = = = = = = = = = = = = = = = = = = =

హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈరోజు సాయంత్రంతో ముగియనుంది. ఎన్నికల ప్రచారం చివరి రోజున వివిధ పార్టీల నాయకులు తమ అభ్యర్థులకు అనుకూలంగా నిర్వహించిన బహిరంగ సభలు, రోడ్ షోల్లో పాల్గొన్నారు. కాగా 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీకి ఈ శనివారం ఒకే దశలో పోలింగ్ జరగనుంది. ఈనెల 8న జమ్మూ కాశ్మీర్‌తో పాటు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = =

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజల్లో పరిశుభ్రత సంస్కృతిని పెంపొందించడంలో విశేష కృషి చేశారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఈరోజు అహ్మదాబాద్‌లో 470 కోట్ల రూపాయలకు పైగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేసిన అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ... గత 5 సంవత్సరాల్లో గాంధీనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 37 వేల కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి పనులు ప్రారంభించామని తెలిపారు. ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, విద్యకు సంబంధించిన ప్రాజెక్టులతో సహా, ప్రాథమిక పాఠశాలలను స్మార్ట్ పాఠశాలలుగా అభివృద్ధి చేయడంలో అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాత్రను అమిత్ షా ప్రశంసించారు.

= = = = = = = = = = = = = = = = = = = = =

పులుల అక్రమ రవాణాను నిరోధించేందుకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) న్యూఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో రెండు రోజుల ప్రాంతీయ పరిశోధనాత్మక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పులుల అక్రమ రవాణా మార్గాలు, క్రిమినల్ నెట్‌వర్క్‌లపై క్రిమినల్ ఇంటెలిజెన్స్‌ను సులభతరం చేయడం ఈ సమావేశం లక్ష్యం. భారతదేశం నుండి నేపాల్ మీదుగా చైనాకు అక్రమ రవాణా మార్గం తరచుగా పులులు, చిరుత పులులు, ఇతర పెద్ద పిల్లుల అక్రమంగా తరలిస్తున్నారని, ఈ ప్రాంతంలో జీవవైవిధ్య పరిరక్షణ ముఖ్య ఉద్దేశ్యంగా ఈ సమావేశం నిర్వహించారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఇరవై ఒకటో శతాబ్దంలో విజయవంతమైన అతి పెద్ద ప్రజా ఉద్యమంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు వ్యక్తిగత లక్ష్యంగా చేసుకున్నారని, ఇలాంటి నిరంతర ప్రయత్నాల ద్వారా మనం దేశాన్ని పరిశుభ్రంగా మార్చగలమని ప్రధానమంత్రి పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్‌ను ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "స్వచ్ఛ భారత్" కార్యక్రమం - పరిశుభ్రత ఉద్యమం ప్రజా శ్రేయస్సుకు నూతన మార్గమని అన్నారు. స్వచ్ఛతకు సంబంధించిన 10 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఫలితాల ఆధారిత పాలన కోసం 'రూల్ లూ రోల్' మార్పును సివిల్ సర్వెంట్లు తమ పాత్రల నిర్దిష్ట బాధ్యతలతో తమ నైపుణ్యాలను మెరుగు పరచేందుకు దోహద పడుతుందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన 'మిషన్ కర్మయోగి' కార్యశాలలో ఆయన మాట్లాడుతూ... సాంప్రదాయ పద్ధతి నుండి కదులుతున్న భారతదేశ పాలనా విధానంలో గణనీయమైన మార్పును చూస్తోందని పేర్కొన్నారు. భారతదేశం 2047 నాటికి కఠినమైన నియమాలు అవసరమని ఆయన పేర్కొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =
= = = = = = = = = = = = = = = = = = = = = =